# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 01 మే, 2024, పేజీలు 08


## ఎన్నికల శాంతియుత నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిది 30 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు తగినచర్యలు తీసుకుంటున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులతో కలిసి ప్రజాప్రతినిధులతో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సమావేశమయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో సాగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ అనుమతుల కొరకు సువిధా యాప్లో 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికే అవకాశం ఉ టుందని చెప్పాడు. జిల్లాలో ప్లైయింగ్ స్క్వాడ్ టీమ్, స్టాటస్టిక్స్ సర్వేలియన్స్ టీం విడతల వారీగా విధులు నిర్వహిస్తున్నాయని, వీడియో తీసిన అనంతరం వ్యూయింగ్ తరువాత అభ్యర్థుల ఖర్చుల వివరాలు అభ్యర్థులకు వెళతాయని అన్నారు. మే 3 నుండి మొదటి విడత తనిఖీ ఉంటుందని చెప్పారు.

తరువాయి2లో

## సూక్ష్మ పరిశీలకులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### ● పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రవేషగుప్తా





**మంచిర్యాల ప్రతనిధి,ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

లోక్సభ ఎన్నికలు-2024లో భాగంగా ఎన్నికల నిర్వహణ కొరకు విధులు కేటాయించబడిన సూక్ష్మ పరిశీలకులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావేషగుప్తా అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని ఎన్.టి.పి.సి.- రామగుండంలోని ఈ.డి.సి. మిలీనయం హాల్లో సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జల్దా అరుణశ్రీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగునున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని, మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికలు సజావుగా సాగేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సూక్ష్మ పరిశీలకులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధిక మొత్తంలో నగదు జమ చేయబడినా, డ్రా చేయబడినా, తరలింపు జరిగినా, ఒకే ఖాతా నుండి ఎక్కువ ఖాతాలను నగదు తరలింపు జరిగినా అట్టి వివరాలను పై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. తరువాయి...3లో

## నేటి నుంచి ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు. జిల్లా కలెక్టర్ రాజర్శి షా



**అదిలాబాద్ ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో,ఎన్నికల సిబ్బందికి బుధవారం నుండి రెండు రోజుల పాటు శిక్షణ తరగులను నిర్వహిస్తున్నట్లు,జిల్లా కలెక్టర్ రాజర్శి షా మంగళవారం తెలిపారు.ప్రారంభం కానున్న పిఓ, ఏ పి ఓ, ఓ పి ఓ ఎన్నికల సిబ్బందికి మే 1,2 తేదీలలో శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనర్ లతో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఛాంబర్ లో మాస్టర్ ట్రైనర్ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఉదయం పోలింగ్ రోజు చేయవలసిన పనులు, ఈవిఎంల ప్రాక్టీస్, మధ్యాహ్నం 17సి, పి ఓ డైరీ, మాక్ పోల్ సర్టిఫికెట్ ఏ విధంగా పూరించాలి, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఎన్నికల సిబ్బందికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎ ఎల్ ఎం టీ లతో వం పి ణీ, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లు/కౌంటర్లు/టేబుల్స్ మొదలైన వాటి వివరాలు, రేపటి నుండి శిక్షణ సమయంలో పోలింగ్ సిబ్బందికి డి ఆర్ సి,ఏర్పాట్లను చాలా స్పష్టంగా వివరించాలని, ఏ ఎల్ ఎం టీ,ఏఎల్యంటిలకు తెలపాలన్నారు. ప్రతి శిక్షణా గదిలో ఎన్నికల సామాగ్రి,పోస్టల్ బ్యాలెట్ కవర్లను ఉంచిన స్థలాలు , శిక్షణ సమయంలో పోలింగ్ సిబ్బందికి చూపించి వివరించాలని, సూచించారు.ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల విఎఫ్సి స్థానాలను కమ్యూనికేట్ చేసి తేదీలు, సమయాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు.ఉద్యోగులు మాత్రమే ఓటరుగా నమోదు చేసుకున్న సంబంధిత వి ఎఫ్ సి, లలో ఓటు వేయడానికి 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉద్యోగులందరికీ వారు ఎంచుకున్న ఎంపిక ప్రకారం ఓటు వేయాలని,కోరారు.శిక్షణ సమయంలో పివోలు,ఏపివోలు తప్పనిసరిగా పివోడైరీ,ఫారం 17సి మొదలైనవాటిని వ్రాయాలని సూచించారు.చివరిలో చిన్న పరీక్షను కూడా నిర్వహించి వారికి పూర్తిగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు .ఈ శిక్షణ కార్యక్రమాలు,అదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బోథ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడ,కాగజ్ నగర్, ఆసిఫాబాద్,ఉట్నూర్,నిర్మల్,భైంసా,ఆర్డివో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాల్లో కేటాయించిన ఎన్నికల సిబ్బంది అందరూ పాల్గొని ఎన్నికలను సజావుగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, మాస్టర్ ట్రైనర్ లు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా జీవన్ రెడ్డి



**కడెం,ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల నూతన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నల్ల జీవన్ రెడ్డిని నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ తెలిపారు. మంగళవారం రోజున కడెం మండలంలోని కొండుకూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నూతన అధ్యక్షులుగ జీవన్ రెడ్డిని నియమించమన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేశ్వర్ గౌడ్,జెడ్పి కోఆప్షన్ సభ్యులు రఫీక్, పలువురు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల హక్కుల సాధన మహాసభను విజయవంతం చేయాలి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్, దారా మధు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం బెల్లంపల్లి పట్టణంలోని భీమిని, కన్నెపల్లి, కొంచెవెల్లి, జిల్లెడ ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల సమస్యలతో కూడిన డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేస్తూ ఆటో యూనియన్ల జేఏసీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జులు కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ మే7 రోజున గోదావరిఖని ఎన్టిపిసి లో జరగబోయే ఆటో డ్రైవర్ల హక్కుల సాధన మహాసభను విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. స్థలం గోదావరిఖని ఆర్ ర్ గార్డెన్స్ ఎన్ టి పి సి కాశిపల్లి. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు ఆటో డ్రైవర్ల హక్కుల సాధన మహాసభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ ఇన్చార్జులు కట్ట రామ్ కుమార్, పుట్ట మధుకర్ పార్లమెంట్ ఇంచార్జ్, చెల్లా విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో బెల్లంపల్లి సిఓఈకి తిరుగులేని ఫలితాలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్:**
పదవ తరగతి పరీక్షల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ)బెల్లంపల్లి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతతో తమ సత్తా చాటారు. గత ఆరు సంవత్సరాలుగా వందశాతం ఫలితాలు సాదిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. అదే క్రమంలో మంగళవారం ఎస్సెస్సీ బోర్డ్ ప్రకటించిన ఫలితాల్లో సైతం వందశాతం ఫలితాలు సాధించి తన హవా కొనసాగించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఐనాల సైదులు మాట్లాడుతూ గురుకులం నుండి 74మంది పరీక్షకు హాజరుకాగా 74మందీ ఉత్తీర్ణులయ్యారన్నారు. అంతేకాకుండా అదేవిధంగా 6 మంద్ 10జిపిఏ సాధించగా 9జిపిఏ ఆపై ఏకంగా 38మంది సాధించి బెల్లంపల్లి సత్తా చాటారు. అల్తాటి వినయ్,బొల్లం ఆభినయ్ తేజ్, జాడి జశ్వంత్, చిగిరి వినిల్ కుమార్, జంగంపెల్లి ప్రణయ్ చరణ్,భూక్య శశివర్ధన్. వీరితోపాటు కొనురి సిద్దార్థ, పల్సి విష్ణు,రాంటెంకి గిరిదర్,గోమాస ఆభిసేక్ లు9.8 జిపిఏ సాధించారు. మరో ఐదుగురు విద్యార్థులు 9.7 జిపిఏ సాధించడమేకాక ఎడుగురు విద్యార్థులు 9.5 జిపిఏ 16 మంది విద్యార్థులు 9జిపిఏ ఆపైన సాధించడం విశేషం. గత ఆరు సంవత్సరాలుగా వరసగా 100శాతం ఫలితాలతో అప్రతిహాతంగా కొనసాగుతున్న సిఓఈ మరోసారి వందశాతం ఫలితాలతో తిరుగులేని విజయాలు తమ విద్యార్థులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సంతోషం వ్యక్తం చేశారు. అద్భుతమైన విజయాలతో గురుకులాల్లోనే ఆదర్శవంతంగా నిలవడం పట్ల ఆదిలాబాద్ సక్షేమ గురుకులాల ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు వరమని ప్రమోద్ కుమార్,బోగ అశోక్,పిన్నింటి కిరణ్ ,ఆకెనేపల్లి రాజేష్,కామెర ప్రేమలత,సజ్జనపువిజయ్ కుమార్, తేజశ్వి,ఐ. మల్లేష్,సమందర్,బోగె శ్రీలత,యండి రఫి,అనుముల అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్





**బెల్లంపల్లి, ఏప్రిల్ 30, సూర్య మేజా న్యూస్:**
పదో తరగతి ఫలితాల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళ వారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి 2023-24 పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారు. సాధించిన వారిలో బోడకుంట దీపిక, గొర్ల స్ఫూర్తి 10/10 జీపీఏ ను సాధించారు. అదేవిధంగా జీపిఏలో 9.0 నుండి 9.7 జీపిఏ 29 మంది విద్యార్థులు సాదించారు. పదవ తరగతి ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు 98.46 శాతం ఉత్తీర్ణత సాదించారు. ఉత్తిర్ణతకు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేష్ అభినందించారు.

మంచిర్యాల ఇరిగేషన్ చీఫ్

## ఇంజనీర్ జి శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ సన్మాన సభ

**మంచిర్యాల టౌన్. ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ జి శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల,నిర్మల్ జిల్లాల అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మంగళవారం ఇరిగేషన్ శాఖలో ఉన్నతమైన సేవలందించిన చీఫ్ ఇంజనీర్ జి శ్రీనివాస్ రెడ్డి మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లా పదవి విరమణ పొందిన సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మంచిర్యాల,నిర్మల్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి,ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అదేవిధంగా ఇరిగేషన్ శాఖలు వారు చేసిన సేవలపై కొనియాడారు. ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,మంచిర్యాల్ యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల శాంతియుత నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**


మొదటి పేజీ తరువాయి...



ఆదిలాబాద్ పార్లమెంటరీ పరిధిలో 12 మంది అభ్యర్థులు వున్నారన్నారు. హెరీమ్ వోటింగ్ కోసం సిర్పూర్ నియోజకవర్గంలో 127ο1= 128, ఆసిఫాబాద్లో 29 మంది వినియోగించుకుంటారని తెలిపారు. ప్రధానంగా పలు రాజకీయ పార్టీలు మే 3వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఒకటవ ఫేజు, 6వ తేదీన రెండవ ఫేజు వోటు హక్కు ఉపయోగించుకోవాలని అన్నారు. రౌండ్ల వారీగా వివరాలు ఇవ్వడం జరిగిందని, సువిధ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు దరఖాస్తు చేసుకున్న వారికి పర్మిషన్లు ఇస్తున్నామని, జిల్లాలో మోడల్ కోడ్ కండక్టు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో సీ విజిల్ నడుస్తుందని, ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అన్నారు. ఈ నెల 3 నుండి రాజకీయ పార్టీలు జిల్లా రెవెన్యూ కార్యాలయానికి రావచ్చని తెలిపారు. ఈవీఎంల కమీషనింగ్ కార్యక్రమాన్ని త్వరలో చేపడుతామని తెలిపారు. రెండు నియోజక వర్గాలకు 100 చొప్పున బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ లు రావాల్సి ఉందన్నారు. రాష్ట్ర సరిహద్దు మరియు జిల్లాల సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెకోపోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్ జారీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద రక్షణదళాలు, వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంసిఎంసి తప్పనిసరిగా అమలు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి సమాచారాన్ని రాజకీయ పార్టీలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు సంఘటితంగా, సమన్వయంతో నిరంతరాయంగా కృషిచేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా నీడ, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ మే 3 నుండి 8 వరకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండలాధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్, ఆసిఫాబాద్ తహశీల్దారు దేశ్పాండే, ఎన్నికల సూపరింటెండెంట్ మధుకర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ తలమడుగు టాపర్స్ అవినాష్, రామ్ చరణ్



**తలమడుగు,ఏప్రిల్30,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ మంగళవారం ఎస్ఎస్సి పరీక్షల ఫలితాలు విడుదల చేయగా అందులో తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ టాపర్స్ గా ఏం. అవినాష్ 9.2 సెకండ్ ఎన్.రామ్ చరణ్ 9.0 తో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. పాఠశాల ఓవరాల్ గా 100 కి గాను 94% రావడం జరిగింది. విద్యార్థులు అందరూ పాస్ అవ్వడానికి ఎల్లప్పుడూ వాళ్ళ మనసా వాచ పిల్లలపై ఉంచి మంచి విద్యను బోధించి ఎంతటి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ శుభాకాంక్షలు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన అవినాష్ మరియు రామ్ చరణ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు పాఠశాలకు విద్యార్థులను పిలిపించుకొని అభినందనలు తెలియజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఉన్నత విద్య చదివి అమ్మ నాన్నకు ఉపాధ్యాయులకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. పది పరీక్షల పాసైన మిగతా వారందరికీ ప్రధానోపాధ్యాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సూక్ష్మ పరిశీలకులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### - పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రవేషగుప్తా

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికలను ప్రభావితం చేసే నగదు తరలింపు నియంత్రణలో సూక్ష్మ పరిశీలన పాత్ర కీలకమైనదని అన్నారు. అధికారులకు అందించిన హ్యాండ్బుక్లను పూర్తి చదివి అర్థం చేసుకోవాలని తెలిపారు. ప్రతి



పోలింగ్ కేంద్రంలో ప్రజలకు సౌకర్యార్థం త్రాగునీరు, ఫ్యాన్లు, నీడ, విద్యుత్ సరఫరా, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లతో పాటు గర్భిణులు, వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు ర్యాంపు ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోలింగ్ రోజున 90 నిమిషాల ముందు మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్



నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్ల హాజరు కొరకు 15 నిమిషాల సమయం ఇవ్వడం జరుగుతుందని, లేని పక్షంలో ప్రిసైడింగ్ అధికారికి సమాచారం అందించి మాక్‌పోల్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ప్రత్యేక బృందాలతో పాటు అవసరమైన పోలింగ్ అధికారులు, సిబ్బంది నియమించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. చేసే పనిపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే స్పష్టంగా పని చేయవచ్చని, ఇందు కొరకు ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ విభాగాల అధికారులకు వారికి సంబంధించి హ్యాండ్బుక్లను అందించడం జరిగిందని, వాటిని పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), నియోజకవర్గంలో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గంలో 227,004-మంచిర్యాల నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ సెగ్మెంట్లకు పోలింగ్ సిబ్బంది, ఈ.వి.ఎం. మొదటి, రెండవ విడతల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల విభాగాల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, పెద్దపల్లి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు తిరుపతి, వెంకటేష్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై, అనుమతి లేని

## డ్రోన్,డిజె సౌండ్స్ నిషేధాజ్ఞలు. కొనసాగింపు

### -రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్:**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,(ఐజి) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డ్రోన్లపై,డీజే సౌండ్ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి,188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## ఆ తల్లి కష్టం వృధా కాలేదు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**

ఓ తల్లి దివ్యాంగుడైన తన కుమారుడిని పదోతరగతి పరీక్ష రాయించడానికి పడ్డ కష్టం వృధా కాలేదు. నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలం చించోలి(బి)కి చెందిన చరణ్ కు పోలియోతో కాళ్లు చచ్చుబడగా చేతుల కదలికలు పరిమితంగానే ఉన్నాయి. అయినా చదువు కొనసాగించాడు. మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 7.5%తో ఉత్తీర్ణత సాధించాడు. దీంతో ఆ తల్లి సంతోషానికి అవధులు లేవు.



### జైనూర్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**జైనూర్ ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. జైనూర్ మండలంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో జైనూర్ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్, జైనూర్ కో అప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్ ,జైనూర్ మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్ నేతృత్వంలో షేక్ అబ్బు సాహెరా బి ఉపసర్పంచ్ జైనూర్ సీనియర్ వర్డ్ మెంబర్ షేక్ రహీం, షేక్ షఫిక్ అన్సారీ, షేక్ హైదర్, షేక్ షకీర్‌లను పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ. ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం సైనికులుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుడ్మేత విశ్వనాత్, మండల ఉపాధ్యక్షుడు పేందూర్ ప్రకాష్, సుద్దాల శ్రీనివాస్, సుద్దాల ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి



**ఆసిఫాబాద్,30 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పుండు ఒకటైతే మందు ఒకటి అన్న చందగ జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల పని తీరు ఉన్నదని సోమవారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ అన్నారు.జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు అర్హులైన వైద్యులు అందుబాటులో లేకున్నా ధనార్జనే ధ్యేయంగా కొందరు ఆసుపత్రులు ఏర్పాటు చేసి అమాయక ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారని,డబ్బులు పోయిన ప్రాణాలైనా దక్కుతున్నయా అంటే అది లేదని,ఇష్టరాజ్యాంగ పరీక్షలు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. జిల్లాలో మొత్తం 27 ఆసుపత్రులు ఉండగా అందులో కొన్ని ఆసుపత్రులకు అనుమతులు కూడా లేవని,కొన్ని ఆసుపత్రులు వైద్య శాఖ నిబంధనలు కూడా పాటించడం లేదని, అంతే కాకుండా ఆసుపత్రిలో నిపుణులైన స్త్రీ వైద్య నిపుణులు మాత్రమే మహిళలకు గర్భిణులకు ప్రసూతి సేవలు అందించాలి,కానీ జిల్లాలో కొన్ని ఆసుపత్రులలో పిల్లల వైద్య నిపుణులు. జనరల్ ఫిజీసియన్,ఆర్థోపెడిక్ తదితర వైద్యులు కూడా గర్భిణులకు ప్రసూతి వైద్య సేవలు చేస్తున్నారని, ఇది పూర్తిగా వైద్య శాఖ నిబంధనలకు విరుద్ధం, ఆయన జిల్లాలో ఇలాంటి పరిస్థితి కొనసాగుతుంది .రెండు రోజుల క్రితం వైద్యం వికటించి ఒక గర్భిణీ స్త్రీ మరణించడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరిగాయి. కానీ జిల్లా అధికారులు తనిఖీలు లేవు,జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం.టికనంద్ నాయకులు దుర్గం నిఖిల్.జడి.తిరుపతి ఉన్నారు.

### జైనూర్ కెజిబివి టాపర్‌గా కావేరి

**జైనూర్ ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్**



జైనూర్ కస్తూర్బా విద్యాలయం కెజిబివి జైనూర్ పాఠశాల టాపర్‌గా కావేరి 9.5 మార్కులు సాధించిందని పాఠశాల ప్రత్యేక అధికారిని సుమలత తెలిపారు. మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో కావేరి పాఠశాలలో అత్యున్నత మార్కులు సాధించింది అని ఆమె పేర్కొన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని కెజిబివి విద్యార్థిని చటే కావేరి పదోవ తరగతి ఫలితాల్లో 9.5 జిపిఎ సాధించడం పట్ల పాఠశాల ప్రత్యేక అధికారిని సుమలత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

### పదవ తరగతి ఫలితాలలో

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పట్టణ పరిధిలోని రేడియంట్ హై స్కూల్ విద్యార్థులు గుమ్మడి మాధురి,అక్షిత, అక్షయ్ గౌడ్లు 10/10 జీపిఏ సాధించి మొదటి స్థానంలో నిలిచారు వారిని పాఠశాల కరస్పాండెంట్ చెన్నూరి అఖిల ప్రిన్సిపాల్ రజని రెయిన్బో ప్లే స్కూల్ కరస్పాండెంట్ అమన్ ప్రసాద్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేటి శ్యామ్, విద్యార్థుల



తల్లిదండ్రులు గుమ్మడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల ప్రతిభ

**లక్షెట్టిపేట సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జెండా వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులు విజయ బావుటా ఎగరవేశారని ప్రిన్సిపాల్ జి యశోద పేర్కొన్నారు.పదవ తరగతిలో 100కు 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, అందులో ఒకరు. మండల్ టాపర్లుగా నిలిచారు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన. విద్యార్థులను, ప్రధానోపాధ్యాయురాలు జి యశోదర,అధ్యాపక బృందం తదితరులు , అభినందించారు.

## ఉద్యోగ విరమణ పొందిన తోటి కార్మికుడికి ఘనంగా సన్మానం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో పనిచేస్తున్న సద్దని ఐలయ్య అనే జనరల్ మజ్దూర్ కార్మికుడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా మంగళవారం కార్యాలయ ఆవరణలో తోటి ఉద్యోగులు అధికారులు కార్మికుని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా డివైఎస్ఈ శ్రీధర్ మాట్లాడుతూ.. వృత్తి నిర్వహణలో బదిలీలు సర్వీస్ పూర్తయినంక రిటైర్మెంట్ సర్వసాధారణమని అందరికీ ఈ పరిస్థితి ఏదో ఒక రోజు ఎదురవుతుందని దానికి అందరూ సిద్ధంగా ఉండాలని మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జేఈ దేవకుమార్, సూపర్వైజర్ సమ్రాన్, వెంకటస్వామి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ముకుంద రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు అల్వాల బాబురావు, ఫిట్టర్లు, వాల్ ఆపరేటర్లు, పంప్ ఆపరేటర్లు, తోటి ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో
# తవక్కల్ విద్యార్థుల ప్రభంజనం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్.**



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రామకృష్ణాపూర్లోని తవక్కల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 84 విద్యార్థులు పరీక్ష రాయగా 84 విద్యార్థులు పాస్ అయ్యారు. అదేవిధంగా కొండ్ర సాహితీ అనే అమ్మాయి రాష్ట్రస్థాయి ర్యాంక్ 10/10 సాధించింది. 9.8/10 ఐదుగురు విద్యార్థులు 9 7/10 ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ సన్మానించారు.

## టెన్త్ ఫలితాల్లో జిల్లా టాప్ .... బీజేఎల్పీ నేత అభినందనలు

**నిర్మల్ ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**



పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా పేరు తెచ్చుకుంది. టెన్త్ ఫలితాల్లో ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులు, విద్యాశాఖ అధికారులను బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో అభినందించారు. 90. 09 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం సంతోషకరమని అన్నారు.

## పది ఫలితాలలో మెరిసిన ఖానాపూర్ విద్యార్థులు





**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

పదవ తరగతి ఫలితాలు మంగళవారం విడుదల కాగా ఖానాపూర్ విద్యార్థులు విజయ కేతనం ఎగరవేశారు. మొత్తం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుండి 630 మంది విద్యార్థులకు గాను 625 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో భాగంగా ఖానాపూర్ లోని మహాత్మా జ్యోతి బాపులే బాలికల పాఠశాల నుండి 6 గురు విద్యార్థులు ఐశ్వర్య, చైతన్య, గాయత్రి, జయాజ్యోతి, పూర్తిక, సౌఖ్య, మహాత్మా జ్యోతి బపులే బాలుర నుండి బనుమన్లు, విజేత పాఠశాల నుండి శ్రీ తులసి, కృష్ణవేణి పాఠశాల నుండి శివ చరణ్ తేజ లు పదికి పది జి.పి.ఏ సాధించడం జరిగింది. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు. అనంతరం విజేత పాఠశాలలో విజయం సాధించిన విద్యార్థులకు విజేత పాఠశాల కరస్పాండెంట్ శ్రీతులసి విద్యార్థినీ శాలువాతో సత్కరించి 12,000 వేల రూపాయల చెక్కులను విద్యార్థులకి అందించారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థినుల ప్రతిభ

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కులి చెందిన కుమారి కొక్కెర వైష్ణవి - 10 జి పి ఏ మార్కులు సాధించినట్టు ప్రిన్సిపల్ ఎం.లలిత కుమారి తెలియజేశారు.ఉత్తీర్ణత సాధించిన 74 మందిలో 10 జిపిఏ ఒక్కరు 9.7 - జిపిఏ 5 గురు, 9.5 జిపిఏ - 8 మంది, 9.3 జిపిఏ - 8 మంది, 9.2 జిపిఏ - 11 మంది 9.0 జిపిఏ - 10 మంది సాధించారని ప్రిన్సిపల్ తెలియజేశారు.8.0 జిపిఏ నుండి 8.9 జిపిఏ వరకు మార్కులు సాధించిన విద్యార్థినులు 23 మంది కాగా, 8 మంది విద్యార్థినులు 7.0 నుండి 7.9 జిపిఏ సాధించారని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వర రావు,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ జి మౌనిక, సూపరిండెంట్ జీ.రాజు. ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.




## తునికాకు సేకరణకు వెళ్లి వ్యక్తి మృతి



**కడెం,ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

తునికాకు సేకరణకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన ఘటన కడెం మండలంలోని అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దస్తురాబాద్ మండలం దేవునిగూడెం గ్రామానికి చెందిన మోకిరాల బక్కన్న 61 సంవత్సరాల వయసుగల వ్యక్తి గత ఆదివారం తునికాకు సేకరణ కొరకు కడెం మండలం గంగాపూర్ అటవీ ప్రాంతానికి వెళ్లారు. కాగా భోజనం సమయంలో మీరు తినండి అని చెప్పి తునికి ఆకు సేకరణ కొరకు అటవిలోకి వెళ్ళాడు. తోటి వ్యక్తులు ఎంత పిలిచినా బక్కన్న రాకపోయేసరికి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు గత రెండు రోజులుగ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం రోజున అల్లంపెల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో మృతదేహం లభ్యమైనట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని కడెం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడు బక్కన్న వడదెబ్బతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## శ్రీరాంపూర్ గనులపై బిఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 6 గని,ఏరియా వర్క్ షాప్ లలో బిఆర్ఎస్ పెద్దపల్లి లోకసభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు,టీబీజీకేఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి , ఏరియా నాయకుడు సురేందర్ రెడ్డి తో కలిసి గత ప్రభుత్వంలో సింగరేణి ఉద్యోగులకు జరిగిన సంక్షేమం, మౌలిక వసతులు, సాధించిన హక్కులు గురించి కార్మికులకు తెలియజేస్తు ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ ఎన్నికలలో పెద్దపల్లి నియోజకవర్గం అభ్యర్థి మాజీ సింగరేణి గని కార్మికుడు , నిరంతర శ్రామికుడు ,నిరాడంబరమైన వ్యక్తి మృదుస్వభావి అయినటువంటి కొప్పుల ఈశ్వర్ గెలిపించినట్లయితే పార్లమెంట్ వేదికగా సింగరేణి కార్మికులకు రావాల్సినటువంటి హక్కులు సొంత ఇంటి నిర్మాణం, ఇన్కమ్ టాక్స్ రద్దు కొరకు ప్రయత్నం జరుగుతుందని కొప్పుల ఈశ్వర్ ని కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గనికార్మిక సంఘం నాయకులు పెట్టం లక్ష్మణ్ , పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి,గొర్ల సంతోష్,మైపాల్ రెడ్డి,ముత్యాల రమేష్, మాధవరెడ్డి, రాజు నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్ , వంగ తిరుపతి, ముత్తె రాజేశం,రామస్వామి హైమద్ కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

**,వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్.**



మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా జడ్పిహెచ్ఎస్ నీల్వాయి చెందిన ఎండి. అర్శిత్ భాను 9.7 జిపిఎ,అస్త అంజలి 9.5,గురండ్ల శ్రీనిధి 9.5, కొట్రంగి రాజేశ్వరి 9.5,నీల్వాయి కస్తూరిబా బాలికల పాఠశాలకు చెందిన గురుండ్ల సంకీర్తన 9.7 జిపిఎ,కొరారి రమాదేవి 9.5,తెలిగా వైష్ణవి 9.3,వేమనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కంపెల దీపిక 9.3 జిపిఎ,వెనుకబడిన బాలుర ఆశ్రమ పాఠశాలలో సాయి కిరణ్ 9.0 జిపిఏ సాధించారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను,అధిక జి.పి.ఎ సాధించిన విద్యార్థులను ఎంఈఓ తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి ఎస్ఓ మయూరి,జ్ఞానేశ్వర్ ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎన్నికలలో నిర్వహిస్తున్న విధులపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**





**మంచిర్యాల,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి తాము నిర్వర్తించవలసిన విధులపై పూర్తి అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణ కార్యక్రమం మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు అందించిన హ్యాండ్బుక్కు పూర్తి చదివి అవగాహన పెంచుకోవాలని, ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ కార్యక్రమాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బంది తలెత్తినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, ఫారం-12డి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో 227, బెల్లంపల్లి నియోజకవర్గంలో 227, మంచిర్యాల నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ కార్యక్రమాలు ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, పోలింగ్ రోజున ప్రతి 2 గం.లకు పోలింగ్ శాతాన్ని సెక్టార్ అధికారులకు అందించాలని,17సి, కంట్రోల్ యూనిట్ డిస్ప్లే, 17ఎ, పి.ఓ. డైరీ లలో నమోదు చేసే వివరాలలో తేడాలు ఉండకూడదని, పోలింగ్ జరిగే 90 నిమిషాల ముందు ఇద్దరు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్ల హాజరు కొరకు 15 నిమిషాల సమయం ఇవ్వడం జరుగుతుందని, లేని పక్షంలో ప్రిసైడింగ్ అధికారికి సమాచారం అందించి మాక్పోల్ ప్రారంభించడం జరుగుతుందని, మాక్పోల్లో అన్ని పార్టీలకు ఓట్లు పోల్ అయ్యేలా చూడాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున సాయంత్రం 4 గం.లలోపు పోలింగ్ కేంద్రంలో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, ఏజెంట్ల సమక్షంలో పోల్ ప్రక్రియ ముగించాలని, ఏదైనా సమస్య ఉన్నట్లయితే సెక్టార్ అధికారులకు తెలియజేయాలని, పోలింగ్ రోజున ఈ.వి.ఎం. మార్చవలసినప్పుడు సెక్టార్ అధికారి అనుమతితో మాత్రమే చేయాలని, పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఫెసిలిటేషన్ సెంటర్లో మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నికల నిర్వహణపై ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే మాస్టర్ ట్రైనర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల విధుల్లో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్స్) అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల విధుల్లో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్స్) అప్రమత్తంగా తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకులకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమైందని తెలిపారు. పోలింగ్ రోజు మాక్ పోల్ నిర్వహించేటప్పుడు ప్రతి చిన్న అంశాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అనధికార వ్యక్తులు ఎవరూ కుడా పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తగా ఉండాలని



సూచించారు. మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాత రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో సి ఆర్ సి ప్రక్రియను పూర్తి చేసిన తర్వాతనే పోలింగ్ ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు ఎటువంటి రాజకీయ పార్టీల ప్రచారాలకు సంబంధించిన పోస్టర్లు ఉండకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన సమాచారాన్ని ఫ్లెక్సీల రూపంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కు సంబంధించి అన్ని అంశాలను రిజిస్టర్ లలో పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. అన్ని రిపోర్టులను సకాలంలో అందజేయాలని ఆదేశించారు. అనంతరం సూక్ష్మ పరిశీలకులకు మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ లు ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగరావ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడంతో మంగళవారం జిల్లా కలెక్టరేట్లో సంబరాలు

**నిర్మల్ ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడంతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ డీఈవో రవీందర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులను అభినందించారు. కలెక్టర్ కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. జిల్లా వ్యాప్తంగా 8923 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 8823 మంది 99.5%ఉత్తీర్ణత సాధించారని డీఈవో తెలిపారు.విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

**నిర్మల్: సోఫీ నగర్ గురుకుల పాఠశాలలో100% ఉత్తీర్ణత**

నిర్మల్ పట్టణంలోని సోఫీ నగర్ గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ గంగా శంకర్ తెలిపారు. 79 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారని 11 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

**డీఈవోను సన్మానించిన ఉపాధ్యాయ సంఘం నేతలు**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా మంగళవారం పలువురు ఉపాధ్యాయ సంఘం నేతలు డీఈవో రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.డీఈఓను కలిసిన వారిలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘనేతలుగజేందర్,లక్ష్మణ్,భూమన్నయాదవ్ తదితరులు ఉన్నారు.

**ఉపాధ్యాయులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు ఆయన ఉపాధ్యాయులను అభినందించారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఎంసీఎంసి కమిటీ నుంచి అనుమతులు తప్పకుండా పొందాలి - ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**



పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఎంసీఎంసి కమిటీ నుంచి అనుమతులు తప్పకుండా పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాజకీయ పార్టీల నేతలను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు ప్రచార సమయంలో స్వీయ నియంత్రణను పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఎన్నికలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ తెలియజేశారు. 85 ఏళ్ళు పైబడిన ఓటర్లకు, ఓటింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగ ఓటర్ల కోసం హెూం ఓటింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 38 శాతం ఓటర్ గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ల స్క్రూటీని, ఉపసంహరణ పూర్తయిన తర్వాత 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావ్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్, జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల నేతలు శ్రావణ్ రెడ్డి, సిరికొండ రమేష్, నరేష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..సీఐ కె శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్.**



పిల్లలకు వేసవి సెలవులు కావడంతో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు తీర్థయాత్రలు, విహారయాత్రలకు వెళ్తుంటారని, దీనిని అదునుగా భావించి దొంగలు చేతివటం ప్రదర్శించే అవకాశం ఉందని, ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సర్కిల్ సీఐ కె శశిధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఎవరైనా ఊర్లకు వెళితే ముందస్తుగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, విలువైన వస్తువులను బ్యాంకులో కానీ, వెంటబెట్టుకొని వెళ్లాలని సూచించారు. మీరు నివసిస్తున్న ప్రాంతంలో కొత్త వారి కదిలికలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, పెంపుడు కుక్కలు పెంచుకోవడం ఉత్తమమని సూచించారు. మందమర్రి సర్కిల్ పరిధిలో వేసవిలో చోరీలను నియంత్రించేందుకు రాత్రి, పగలు కాలనీలలో గస్తి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్కిల్ పరిధిలో నేను సైతం కమ్యూనిటీ అనే కార్యక్రమం ద్వారా ప్రజలు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా కేసులు పరిష్కారించేందుకు సులువు అవుతుందని తెలిపారు. మేడపైన నిద్రించేవారు ఒంటిపై నగలు ధరించ వద్దని, ఇంటికి తాళం వేసిన అనంతరం తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థకు ఎవ్వరికి తెలుపవద్దని అన్నారు.ఇంటి తాళం చెవిని ఇంటి ఆవరణలో పెట్టకూడదని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఇంటిని అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరా తీసీ, వారి ఫోన్ నెంబర్లు, వివరాలు సేకరించాలని సూచించారు. కాలనీ వాసులు కమిటీలు వేసుకొని, ప్రైవేట్ గా సెక్యూరిటీ గార్డ్ లను నియమించుకోవాలని సూచించారు.

సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారిచే

# సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పట్టణంలోని అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారిచే మంగళవారం క్రెస్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బినోయ్ మాథ్యూ, అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ జీనరోస్,సిస్టర్ బ్లెస్సి, చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సమ్మర్ క్యాంపును ప్రారంభించడం




జరిగింది. ఈ సందర్భంగా ఈవెంట్ ఫౌండర్ ఎర్రవెల్లి మెర్సీ రాణి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు చదువుతో పాటు వారిలో ఎటువంటి స్కిల్స్ టాలెంట్స్ ఉన్నాయో వాటిని బయటకు తీయడం కోసం పిల్లలు కేవలం మొబైల్ కే పరిమితం కాకుండా ఇటువంటి ఆక్టివిటీస్ లో పార్టిసిపేట్ చేయడం కోసం ఈ సమ్మర్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. సమ్మర్ క్యాంప్ లో యోగ, కూచిపూడి డాన్స్, అడ్వాన్స్ ఆసనాస్, భరతనాట్యం, కర్రసాము, ఫోక్ డ్యాన్స్, కరాటే మార్షల్ ఆర్ట్స్, వెస్టర్న్ బ్రేక్ డాన్స్, జుంబా డ్యాన్స్, అథర్ స్టేట్ డ్యాన్సులు, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి క్లాసెస్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంప్ 3 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాలలోపు పిల్లలందరికీ నేర్పించడం జరుగుతుందని అన్నారు. పట్టణంలోని ప్రతి ఒక్క చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపు ఈరోజు నుండి 30 రోజుల పాటు ఉదయం 5:30 నుండి 8:30 నిమిషాల వరకు, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా ఇటువంటి ఆక్టివిటీస్ కి పిల్లల తల్లిదండ్రులు సపోర్ట్ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ అనంతరం పిల్లలందరికీ మెమెంటోస్, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమ్మర్ క్యాంపు ప్రతి ఒక్క స్కూల్ పిల్లలు వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రెస్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బినోయ్ మాథ్యూ, అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ జీనరోస్, ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ బ్లెస్సి, కూచిపూడి మాస్టర్ డాక్టర్ ఎండి మోహినిద్దీన్, యోగ కర్రసాము మాస్టర్ రాహుల్, వెస్టర్న్ బ్రేక్ మాస్టర్ డి ఎస్ దుర్గా, కరాటే మార్షల్ ఆర్ట్ మాస్టర్స్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల శిక్షణ ఉదయం పూటే ఇవ్వాలి

**నిర్మల్ ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**

మే 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జరిగే ఎన్నికల శిక్షణా కార్యక్రమాలు ఉదయం పూట మాత్రమే నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారికి పీఆర్టీయూ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయన్న మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. ఇందులో పీఆర్టీయూ సభ్యుడు హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ప్రతిభ చాటుకున్న చిన్నారి శ్రీహర్ష



TG SSC Examination Results 2024

Hall Ticket : 2404106447
Name : BIJJARAPU SHREEHARSHA
Grade : 10.0 ( PASSED )

| | SUBJECT | GRADE | POINTS |
|---|---|---|---|
| 1 | FIRST LANGUAGE | A1 | 10 |
| 2 | SECOND LANGUAGE | A1 | 10 |
| 3 | THIRD LANGUAGE | A1 | 10 |
| 4 | MATHEMATICS | A1 | 10 |
| 5 | SCIENCE | A1 | 10 |
| 6 | SOCIAL STUDIES | A1 | 10 |

Grade 10.0
Date 30-04-2024

PASSED

Congratulation

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ స్కూల్ లో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభ చాటి 10 జిపిఏతో స్కూల్ ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల పేరు నిలిపింది అదొక్కటే కాదు ఈ చిన్నారి పత్యేకత 13 సంవత్సరాలకే పదవతరగతి చదివి పూర్తిచేసిన ఘనత అందులో అత్యుత్తమ గ్రేడ్తో ఉత్తీర్ణత సాధించడం విశేషం అందుకుగాను పాఠశాల ఉపాధ్యాయ బృందం బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేసి ఆశీర్వదించారు.

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ హనుమండ్లు, జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుశీల్ కుమార్ల సేవలు మరువలేనివి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ హనుమండ్లు, జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుశీల్ కుమార్ల సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరిద్దరికీ నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో వీరు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.నిబద్ధతతో,సమయపాలన పాటిస్తూ,అంకితభావంతో తమ విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విధి నిర్వహణలో గొప్ప సేవలు అందించిన వీరిద్దరికీ సన్మానించడం సంతోషకరమైన విషయమని కలెక్టర్ తెలిపారు.భవిష్యత్తులో వీరిద్దరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వీరిద్దరూ మాట్లాడుతూ ఇన్నాళ్లు ప్రజలకు సేవ సేవ చేయడం ఎంతో ఆనందాన్నికలిగించిందన్నారు.విధినిర్వహణలోఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈవీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్, నీటిపారుదలశాఖఅధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో ఫుడ్ ప్రాసెసింగ్

# కేంద్రం,ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాలలోని వైశ్య భవన్‌లో మంగళవారం హాజీపూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, సేంద్రీయ ఆహార ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,గడ్డం వివేక్ ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,సేంద్రీయ వ్యవసాయంకు చేయూత ఇవ్వడం వల్ల రైతులకు పెట్టుబడి, ప్రజలకు ఎరువు రహిత ఆహార ఉత్పత్తులు అంది ఆరోగ్యంకు రక్షణ ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆర్గానిక్ వ్యవసాయం ఎలా చేయాలని ప్రభుత్వ సహకారం ఎలా అందించాలనే కోణంపై మంత్రులు, అధికారులతో సమాలోచన చేశారని తెలిపారు.ముఖ్యమంత్రితో సేంద్రీయ వ్యవసాయ రైతులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరిక మేరకు మంచిర్యాలలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి,చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల్లో పండ్లు, కూరగాయలు పండించే రైతులు,చేపలు,పాడి, రైతులకు అందుబాటులో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన పిదప భూసేకరణ చేయాలని అధికారులను పురమాయిస్తామని అన్నారు.మంచిర్యాల లో చేనేత దారులకు సౌకర్యం గా ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేస్తానని ప్రేమ్ సాగర్ రావు కు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ,మంచిర్యాల లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం,ఇండస్ట్రీ పార్క్ ఏర్పాటు చేయాలనే వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం శ్రామిస్తుందన్నారు. రైతులు మూడు దశల్లో పంట మార్పిడి పంటలు వేయాలని సూచించారు.మొదటి దశలో వరి, రెండవ దశలో పప్పు దినుసులు, మూడవ పంటగా కూరగాయలు పండించాలని కోరారు. పంట మార్పిడి విధానం వల్లనే రైతులకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఇతర జిల్లాలు,రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకునే విధానము కు రైతులు స్వస్తి పలకాలని సూచించారు.ఇక్కడ వనరులు,ఉత్పత్తులు,ఆదాయం ఇక్కడి వారే అనుభవించాలని ఆకాక్షించారు.ఆర్గానికి ఆహార ఉత్పత్తులు స్వీకరించడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. విద్యాధికులు వ్యవసాయ రంగం వైపు మక్కువ చూపాలని ఎమ్మెల్యే వివేక్ పిలుపునిచ్చారు.ఆర్గానిక్ వ్యవసాయ రైతులకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలని గొనె శ్యామ్ సుందర్ రావ్ విజ్ఞప్తి చేశారు.



# గ్రూప్ 1 పరీక్షకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**- టిఎస్పిఎస్సి చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి**



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**
జూన్ 9 వ తేదీన నిర్వహించబోయే గ్రూప్ 1 పరీక్షకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని టిఎస్పిఎస్సి చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని టిఎస్పిఎస్సి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మే 10 వ తేదీ లోపు పరీక్ష కేంద్రాలను ఎంపిక చేయవలసిందిగా ఆదేశించారు. ఆర్డీవో లేదా ఆ స్థాయి అధికారులు ప్రత్యక్షంగా అన్ని జిల్లాల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ గల ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్లలో నీటి లభ్యత వంటి సౌకర్యాలు తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలను ఎంపిక చేయాలని తెలిపారు.గ్రూప్ వన్ పరీక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి మూడు నుంచి ఐదు పరీక్ష కేంద్రాలకు కలిపి ఒక తహసీల్దార్ స్థాయి అధికారిని ఫ్లైయింగ్ స్కాడ్‌గా నియమించాలని ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించే ప్రతీ అధికారికి కనీసం పరీక్షకు మూడు రోజుల ముందు అవగాహన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులతో చర్చించి పరీక్ష రోజు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిపడినన్ని ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులు ఎవరైనా అనారోగ్యానికి గురైనట్లయితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అత్యవసర మందులు ఏఎన్ఎం,స్టాఫ్ నర్స్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష నిర్వహణలో పోలీసుశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద రెండంచల భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఈసారి పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టినందున పోలీసు శాఖ వారు ఒక పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్ ను నియమించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఒక సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని ఆదేశించారు. ఆ తర్వాత ఈసారి పరీక్షలో నూతనంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం పై టీఎస్పీఎస్సీ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణకై అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి గంగారెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతిగని గనిపై టిఎన్టియుసి ఆధ్వర్యంలో 138వ మే డే పోస్టర్లను విడుదల చేసిన టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణి రామ్ సింగ్

బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్
ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం 138వ మేడే వారోత్సవాలను బొగ్గు గనుల పైన టిఎన్టిసి ఆధ్వర్యంలో గూడపోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా మారుస్తూ కార్మికులను కట్టు బానిసలు లాగా చేసే కుట్ర కుట్రకు పూనుకున్నది అన్నారు 8 గంటల కు బదులుగా 12 గంటలు పని చేసే విధానాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ భౌల జాతి సంస్థలకు అనుగుణంగా వివరిస్తుందని అలాగే రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులను మోసం చేసింది అని అన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను సమజీవుల మధ్య ఐక్యత పై దాడి చేస్తుందన్నారు. కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేయవలసిందిగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ,నిత్యవసర వస్తువులు పెట్రోలు డీజిల్ ధరలను పెంపు వంటి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం రంగాల కార్మికులకు జీవోల ను గెజిట్ చేసి రెగ్యులర్ రైస్ చేయాలని కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక ఐక్య పోరాటాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ ఇన్కంటాక్స్ రద్దు సొంత ఇంటి పథకం అమలు పెండింగ్ సమస్యల పరిష్కారం పెర్కాస్ పై ఇన్కంటాక్స్ రద్దు చేసి అట్టి డబ్బులను తిరిగి చెల్లించాలని, సింగరేణిలో ప్రైవేటీకరణ రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలను చెల్లించాలని, లేనిపక్షంలో కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని మేడే సందర్భంగా కార్మికులకు టిఎన్టియుసి పిలుపునిస్తుంది .ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎల్ యు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మణి రామ్ సింగ్, గద్దల నారాయణ, ఎండి హసన్ బొల్లు మల్లయ్య, జి తిరుపతి, డి చంద్రమౌళి, నవీన్ కుమార్ పాండే, ఖాసీం భాయ్, పంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**బెల్లంపల్లిలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం.**

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని రాబోయే ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేసి, అనంతరం మే 4వ తేదీన మంచిర్యాలలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కార్నర్ మీటింగ్‌లో అధికసంఖ్యలో పాల్గొని, విజయవంతం




చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుదర్శన్ నూనేటి సత్యనారాయణ కౌన్సిలర్స్ షేక్ ఆస్మా యూసుఫ్ , గురుండ్ల లక్ష్మి, గోసిక రమేష్ , రాజనాల కమల అశోక్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ఏలూరి వెంకటేష్ సాజిద్ వాజీద్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు



**భైంసా,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పదవ తరగతి ఫలితాల్లో జె.సంతోష్ 10/10 జిపిఏ సాధించారు. అదేవిధంగా ముగ్గురు విద్యార్థులు 9.8 జిపిఏ మార్కులు సాధించగా,మరో ముగ్గురు విద్యార్థులు 9.7 జిపిఏ సాధించారు.ఈ సందర్భంగా 10/10 సాధించిన విద్యార్థి సంతోష్ ను పాఠశాల ప్రిన్సిపాల్ జబ్బర్,వైస్ ప్రిన్సిపల్ గంధం సాయినాథ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన ఆంజనేయులు



**భైంసా,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్**

మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముధోల్ మండల కేంద్రంలో నివసిస్తున్న నిరుపేదలకు వారి పిల్లలకు దాదాపుగా 20 మందికి నూతన దుస్తువులను మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన యం. ఆంజనేయులు పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా ఎండలు తీవ్రంగా ఉండడంతో వారిని జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు.తన ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంజనేయులును మండల ప్రజలు అభినందించారు.

## ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ సేవలు మరువలేనివి

### - కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ముఖ్య ప్రణాళికాధికారి బంగారి రవీందర్ తన సేవల ద్వారా ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికై ఎంతగానో పాటుపడ్డారని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు గార్లతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి. రవీందర్ ముఖ్య ప్రణాళిక అధికారిగా 3 సంవత్సరాల రెండునెలల పాటు జిల్లా అభివృద్ధిలో చాలా కీలకంగా ఉండి సేవలందించారని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించారని అన్నారు. అభివృద్ధి విషయంలో ఎప్పుడూ అందుబాటులో వుండేవారని తెలిపారు. నిధులు కేటాయింపులో, జిల్లాలోని ప్రతి శాఖలోని అధికారులతో సమన్వయంతో వ్యవహరించి జిల్లా అభివృద్ధికై కృషి చేశారని అన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ సీపీవో రవీందర్ గత శాసనసభ ఎన్నికలలో సి విజిల్కు నోడల్ అధికారిగా వ్యవహరించి ఫిర్యాదులపై వెంటనే స్పందించేవారని అన్నారు. అనంతరం సీపీవో దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## చెరువు పూడిక మరిచారా..?

**బోథ్ ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని కరాత్వడ గ్రామ సివరంలో గల చెరువు పూడిక తీయక మట్టి విపరీతంగ పేరుకు పోయింది.గత కొన్ని సంవత్సరాలనుండి పూడిక పనులు జరగక మట్టితొ పూర్తిగా నిండిపోయింది. దీంతో చెరువు పూర్తిస్తాయిలో నీరు నిండక, ఆయకట్టు రైతులు వేసవి కాలం లో పండించే పంటల కు పూర్తి స్థాయిలో నీరు అందక,పంటలు ఎండి పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరో వైపు ఎండల తీవ్రత వల్ల భూగర్భ జలాలు అడగంతున్నాయి.చెరువు లోని మట్టిలో పంటలకు ఉపయోగ పడే ఎన్నో పోషకాలతొ ఉంటుంది .ఇలాంటి మట్టిని చెరువు లో పూడిక



తీసి పంటపొలాల్లో వేసుకోవడం వల్ల ఇటు భూ సారం పెరుగుతుంది. దీంతో రైతుకు ఎరువుల వేసే పని, ఆర్థిక భారం తగ్గుతుంది. చెరువు లో నీటి సామమర్థ్యం పెరుగడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే ఆస్కారం ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.ఇప్పటికైన అధికారులు చొరవ తీసుకొని వర్షా కాలం రాక ముందే చెరువు పూడిక తీయిస్తే బాగునుటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

### పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో

## ముధోల్ విద్యార్థుల ప్రభంజనం

**ముధోల్, ఏప్రిల్30 ,సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం విడుదలైన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన ముధోల్ లోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రబింద్ర పాఠశాల విద్యార్థులు అత్యధికంగా 8 మంది 10 జిపిఏ సాధించారు. అంతే కాకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో దాదాపు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్తులు దివ్య, మాధవి, ఐశ్వర్య 10 జిపిఏ సాధించారు.ఈ సందర్భంగా రబింద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థానాన్ని పోందెందుకు ప్రతి ఏటా పక్కా ప్రణాళికలతో నాణ్యమైన విద్యతో పాటు , విద్యార్థులకు నూతన ఒరవడులకు తట్టుకునేలా ఆధునిక విద్య ప్రమాణాలు అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో సైతం తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో రబింద్ర పాఠశాల కరస్పాండంట్ రాజేందర్, బీసీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లవీన, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**ఆదిలాబాద్ ,ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలకు మంగళవారం ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 50 ఆశ్రమ పాఠశాలల,పదవతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని,ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా సంతృప్తి వ్యక్తం చేశారు. సూచించారు.ఇదే మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో ఉమ్మడి అదిలాబాద్ ఆశ్రమ పాఠశాలలు అన్నీ వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా, నాణ్యమైన విద్యను అందించేలా, ప్రతీ ఆశ్రమ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలుపుతూ విద్యార్థులను అభినందించారు.



### మండల కేంద్రంలో

## బిజెపి నూతన కార్యాలయం ప్రారంభం

**బోథ్,,ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్ సమక్షంలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీవీ రమణ మండల అధ్యక్షులు బోరే, రవీందర్ రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యతలు , మండల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు మోర్చాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు సమక్షంలో ప్రారంభించడం జరిగింది, జిల్లా అధ్యక్షులు



మాట్లాడుతూ ప్రతి బూత్ కమిటీ అధ్యక్షులు వారి వారి బూతులలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలి,ఈ పది రోజులలో ప్రతి ఒక్క నాయకుడు కష్టపడి పనిచేసి అదిలాబాద్ బిజెపి అభ్యర్థి గోడం నగేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు చెప్పడం జరిగింది. అనంతరం బోథ్ లో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి నరేంద్ర మోడీ చేసిన పథకాలను కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధానమంత్రి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ గూటికి సస్పెన్షన్‌కు గురైన నేతలు

**ఆదిలాబాద్ ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీ నుండి సస్పెన్షన్‌కు గురైన ఆదిలాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మాజి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లూరి సంజీవ్‌రెడ్డి తిరిగి సొంతగూటికి చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీలో మళ్లీ చేరారు. గాంధీ భవన్ లో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మరోవైపు వారి అనుచర వర్గం హర్షం వ్యక్తం చేస్తూ వారి రాకను స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటోందని శ్రేణుల్లో ఆశాభావం వ్యక్తం అవుతోంది.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కౌన్సిలర్, మాజీ జెడ్పీటీసీ ...కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్ నగర్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్**: కాగజ్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాంటెంకి కిరణ్, దహెగావ్ మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతిలు మంగళవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో బీఎస్పీ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ దండె విఠల్ గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజ్ కుమార్, మొహమ్మద్ సద్దాం హుస్సేన్,వైస్ చైర్మన్ గిరీష్ కుమార్, కౌన్సిలర్ శరత్ కుమార్ మిన్హాజ్, నాయకులు రాణా ప్రతాప్ సింగ్, మోహిన్ తదితరులు ఉన్నారు.